క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్ అన్నారు. మండలంలోని రాచకిండాం జగనన్న లేఅవుట్‌లో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణాలు పూర్తిచేసిన వారికి బిల్లు చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు, ఆర్‌డబ్ల్యూస్ జేఈఈ సంతోష్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు చొక్కాకు నారాయణరావు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

చీపురుపల్లి రూరల్(గరివిడి): మండలంలోని పైలపేట ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి ఇటీవల పేరిపి పాఠశాలకు బదిలీపై వెళ్లిన రౌతు రామును శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో పెదనడిపల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ రెహనాబేగం, స్కూల్ కమిటీ చైర్మన్ ఆర్.సత్యనారాయణ, వైస్ చైర్మన్ పద్మ, హెచ్ఎం హేమలత, సీఆర్ఎంటీ బి.భాగ్యశ్రీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సున్నావడ్డీతో డ్వాక్రా సంఘాలకు ఆసరా



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, తదితరులు

చీపురుపల్లి: స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీతో ఎంతో ఆసరాగా ఉంటుందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో 1679 సంఘాలకు రూ.2.32 కోట్లు నిధులు జమ అయినట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీఓ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, తదితరులు

గజపతినగరం: ఏపీఎన్‌జీఓ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఏపీఎన్‌జీఓ తాలూకా అధ్యక్షుడు ఎం.పైడన్న, సంఘ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో జరిగే ఈ మహాసభలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు వారు తెలిపారు.

53 మందికి వైద్యసేవలు

దత్తిరాజేరు: మండలంలోని గుచ్చిమి అంగన్‌వాడీ కేంద్రం వద్ద శుక్రవారం 'ఫ్యామిలీ డాక్టర్' వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తిరాజేరు వైద్యాధికారి సతీష్‌కుమార్ సుమారు 53 మందికి వైద్య సేవలు అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులు అందించడంతో పాటు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

వేపాడ: మండలంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ భవనా లు, ఆర్‌బీకేలు, వెల్‌నె స్ కేంద్రాల భవన ని ర్మాణ పనులను త్వర గా పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికా రి లక్ష్మీనారాయణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఐసీడీఎస్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్న కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- బాడాంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

మెరకముడిదాం: మహిళలను ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీకే రుణాలు అందిస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొండలావేరు పంచాయతీ బాడాం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా నాలుగేన్నరేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధికాలువలు సరిగా లేవని, మురుగునీరు ఇళ్ల మధ్య నిల్వ ఉంటోందని, దోమల బెడద ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జెడ్పీ చైర్మన్ అక్కడే ఉన్న పీఆర్ ఏఈ హరికృష్ణను పిలిచి గ్రామంలో అవసరమైన చోట కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి ఇస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.పార్వతికి సూచించారు. అనంతరం జరిగిన సభలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. కొండలావేరు సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా రూ.8.20 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు బూటకపు యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, పప్పల కృష్ణమూర్తి, ఎంపీడీఓ రత్నం, హెచ్‌డీటీ గిరిధర్, ఏఓ శ్రావణితేజ, హౌసింగ్ ఏఈ రమణమూర్తి పాల్గొన్నారు.

రాజరాజేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామంలో రాజరాజేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

శివాలయంలో పూజలు

గుర్ల: మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకు లు అరవెల్లి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. నాలుగురోజుల పాటు ఆలయ ప్రాంగణంలో యాగం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.



పూజలు అందుకుంటున్న అమ్మవారు

అమ్మవారికి సారె సమర్పణ

జామి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమతో పూజలు చేశారు. వివిధ రకాల పండ్లు, స్వీట్లు నైవేద్యంగా పెట్టారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం విడుదల

గుర్ల: మండలంలోని 24 సచివాలయాల పరిధిలో 600 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని ఏఓ ఎం.తిరుపతిరావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పురుగు మందులు పిచికారికి డ్రోన్‌లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ముద్దాడ కేశవరావు, వైఎస్సార్‌సీపీ నాయుకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, మంత్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో పొలం సారవంతం

చీపురుపల్లి రూరల్: నవధాన్యాల పంటలను సాగు చేయడం ద్వారా పొలం సారవంతంగా మారుతుందని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జి నాగరాజు, కార్యకర్త శంకరరావు అన్నారు. మండలంలోని నిమ్మవలస గ్రామంలో శుక్రవారం ప్రకృతిసాగు విధానం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నవధాన్యాల పంటను నాటిన 45 రోజుల తరువాత పొలంలో కలియదున్నటం వలన సేంద్రియ ఎరువుగా మారి పొలానికి కావాల్సిన కర్బన, సూక్ష్మ మూలకాలు అందుతాయన్నారు. దీని వల్ల యూరియా, డీఏపీ వినియోగం తగ్గుతుందన్నారు.

చైన్ స్నాచింగ్

బొండపల్లి: మండలంలోని బోడసింగిపేట ఆదిత్య కాలేజీ సమీపంలో శుక్రవారం నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు తెంపుకొని పారిపోయారు. దీనికి సంబంధించి ఎస్సై ఎస్.రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగరానికి చెందిన ఎ.సరోజిని అనే మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో వేసుకున్న మూడున్నర తులాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు తెంపుకొని పారిపోయినట్లు చెప్పారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులకు రాయితీపై బిందుసేద్యం పరికరాలు

జామి: సన్న, చిన్నకారు రైతులకు 90శాతం రాయితీపై ప్రభుత్వం బిందు సేద్య పరికరాలను అందిస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మైక్రోఇరిగేషన్ పీడీ పీఎస్‌వీ లక్ష్మీనారయణ అన్నారు. మండలంలోని తానవరం గ్రామానికి చెందిన రైతు పి.రామారావు పొలంలో బిందుసేద్యం పరికరాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. మైక్రో ఇరిగేషన్ విధానంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చన్నారు. మామిడి, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పాం, సపోట, జామ, చెరకు, కూరగాయాలు తదితర పంటల సాగుకు బిందుసేద్యం అనువుగా ఉంటుందన్నారు. ఈ విధానంలో ఎరువులు, మైక్రోన్యూట్రియంట్స్‌ను నీటి ద్వారా మొక్క మొదళ్లకు అందించవచ్చని, కూలీల ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. బిందు సేద్య పరికరాలు అవసరమైన రైతులు ఆర్‌బీకేలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



స్ప్రింకర్ల ద్వార సాగు చేస్తున్న పొలాన్ని పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ

తుంపర, బిందుసేద్యం యూనిట్ పరిశీలన

వేపాడ: మండల కేంద్రం వేపాడలో ఆర్‌వీసీ ప్రసాద్‌కు చెందిన పొలంలో ఏర్పాటు చేసిన బిందు, తుంపర సేద్యం యూనిట్‌ను ఏపీఎంఐపీ పీడీ పీఎస్‌వీ లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న బిందు, తుంపర సేద్యం యూనిట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావాల్సిన రైతులు ఆర్‌బీకేలో పేర్లు నమోదు చేసుకోవాలనిన్నారు.

మా భూములు మేమే సాగు చేసుకుంటాం..

వేపాడ: దశాబ్దాల క్రితం వీలుపర్తి గ్రామంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన డి.పట్టాభూములను ఓ భూవ్యాపారికి లీజుకు ఇస్తే.. ప్రస్తుతం ఆ వ్యాపారి ఆ భూములను అమ్మేందుకు సిద్ధమవుతున్నాడు. విషయం తెలుసుకున్న రైతులు ఎవరి డి.పట్టా భూముల్లో వారే దుక్కులు చేసుకుని తుప్పలు తొలగిస్తున్నారు. ఇందుకు సంబంధించి డి.పట్టాదారులు గోకేడ నాగభూషణం, అప్పలనాయుడు, నక్కరాజు ఈశ్వరావ్మ తదితర రైతులు అందించిన వివరాలు ఇలావున్నాయి. గ్రామానికి చెందిన కొంత జిరాయితీని కొనుగోలు చేసిన భూ వ్యాపారి వాటిని ఆనుకుని ఉన్న డి.పట్టా భూములను ఏడేళ్ల క్రితం రైతుల నుంచి లీజుకు తీసుకున్నారు. ఎకరానికి రూ.8 వేలు చొప్పున లీజు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే రెండేళ్లుగా ఆ వ్యాపారి లీజు సోమ్ము రైతులకు చెల్లించలేదు. గత వారం రోజులుగా సదరు భూముల్లో కొలతలు వేస్తుండడంతో రైతులు వాకబు చేయగా.. ఆ భూములను విక్రయించేందుకు ఆ వ్యాపారి చూస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన రైతులు తమ భూములను తామే సాగు చేసుకుంటామని, మా భూములను మాకు తెలియకుండా అమ్మచూపితే ఎలా ఊరుకుంటామని సదరు వ్యాపారిని నిలదీశారు. మూడు రోజులుగా వారి భూముల్లో ట్రాక్టర్లతో దుక్కులు చేసి తుప్పలు తొలగిస్తున్నారు.

వాడవాడలా వీరులకు వందనం

- ప్రజల్లో జాతీయతా భావం పెంపొందించేందుకే..
- రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు



కొత్తవలస: వియ్యంపేట గ్రామ పంచాయితీ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ ఎస్.గోపెమ్మ, తదితరులు



బొండపల్లి: అమరవీరులు స్తూపం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, తదితరులు



లక్కవరపుకోట: సీతారామపురంలో 'నాభూమి-నాదేశం' శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



దత్తిరాజేరు: కోమటిపల్లిలో మొక్క నాటి నీరుపోస్తున్న ఎంపీటీసీ అప్పలనాయుడు



గుర్ల: లవిడాంలో మొక్కలు నాటుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలస్వామి, అధికారులు



వేపాడ: కృష్ణారాయుడుపేటలో వీరులకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



గజపతినగరం: పిడిశీలలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ మాధవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర్యప్రకాష్, తదితరులు

కొత్తవలస: ప్రతీ ఒక్కరిలోను జాతీయత భావం పెంపొందించేందుకే 'నాభూమి-నాదేశం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అన్నారు. మండలంలోని వియ్యంపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన నా భూమి-నా దేశం కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మతో కలిసి పాల్గొన్నారు. గ్రామస్తులతో మాతృభూమి ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: మండలంలోని సీతారామపురం పంచాయతీ పరిదిలో 'నాభూమి-నాదేశం' కార్యక్రమాన్ని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీఓ జి.జ్ఞానేశ్వరరావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయుకులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: నాభూమి- నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోమటిపల్లి శివాలయం వద్ద ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు, కార్యదర్శి శివరామకృష్ణ, తదితరులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

గుర్ల: మండలంలోని లవిడాం గ్రామంలో ప్రభుత్వ భవనాల ప్రాంగణంలో, ఖాళీ స్థలాల్లో శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు బూర్లె అప్పలస్వామి పిలుపునిచ్చారు.

బొండపల్లి: మండలంలోని రాచకిండాం గ్రామంలో వీరులకు వందనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అమరవీరుల శిలాఫలకం వద్ద గ్రామస్తులతో కలిసి మండల ప్రత్యేకాధికారి ఎస్‌వీకే దుర్గాప్రసాద్, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ అమరవీరులకు నివాళులర్పించారు. హౌసింగ్ ఏఈఈ రమణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు సీహెచ్ నారాయణరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వేపాడ: ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మండలంలోని కుమ్మపల్లి, కృష్ణారాయుడుపేట గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు శుక్రవారం అమరవీరులకు నివాళులర్పించారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు పాల్గొని మొక్కలు నాటారు. అలాగే ఓబలయ్యపాలెంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఉపాధి ఏపీఓ ఆదిలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బాలబాబు, అరుణ, దివదారి లక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గజపతినగరం: పిడిశీల గ్రామంలో సర్పంచ్ పాండ్రంకి మాధవి అమరవీరుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల జ్ఞాపకార్థం దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సచివాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. కాలంరాజుపేటలో సర్పంచ్ గేదెల ఈశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

- ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు



సమావేశంలో మట్లాడుతున్న ఎంపీపీ సన్యాసినాయుడు

బొండపల్లి/మెంటాడ: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారుల చొరవ చూపాలని మెంటాడ ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మెంటాడ పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ తాడ్డి రామచంద్రరావు మట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులు ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రూ.17.38 కోట్లతో జలజీవన్ మిషన్ క్రింద కుళాయిల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ తెలిపారు. మేడపల్లి మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయినప్పటికీ మళ్లీ ఆయనకే బాధ్యతలు అప్పగించారని, ఇది ఎంతవరకు సమంజసమని ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి ఎర్రినాయుడు ఎంఈఓలు మోహనరావు, వర్మలను ప్రశ్నించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఫ్యామిలీ డాక్టర్ శిబిరం ఏర్పాటు చేసినా స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తుగా సమాచారం ఇవ్వడంతో పాటు ఆయా గ్రామాల్లో దండోరా వేయించాలని మెంటాడ, చల్లపేట పీహెచ్‌సీ వైద్యాధికారులకు ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, తహసీల్దార్ ఎ.రామకృష్ణ, ఎంపీడీఓ పాండ్రంకి త్రివిక్రమరావు, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు



మట్లాడుతున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు సూచించారు. పీహెచ్‌సీలో శుక్రవారం ఆస్పత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. నాడు-నేడు క్రింద ఆస్పత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి నిర్వహణ నిధులను వైద్య పరికరాలు, మందుల కొనుగోలుకు ఖర్చు చేయాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు, ఉప సర్పంచ్ కోళ్ల వెంకటరమణ, వైద్యాధికారులు సత్యనారాయణ, అమృతవల్లి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి



ఎస్.కోట: ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ ఎల్.విజయ, తదితరులు

చీపురుపల్లి: సాగులో ఉన్న ప్రతీ సెంటు భూమిని ఈ-క్రాప్‌లో నమోదుచేయాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోరాడ నారాయణరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖాధికారి సీహెచ్.రఘునాథ్‌తో కలిసి శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగు చేస్తున్న ప్రతీ పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ-క్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. రైతు సంఘాలకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: మండలంలోని సంతగైరమ్మపేటలో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని కొత్తవలస ఏడీఏ ఎల్.విజయ, ఏఓ రవీంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు ఆధార్, ఫోన్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకంతో ఆర్‌బీకేలో ఉన్న వీఏఏలను సంప్రదించాలని కోరారు.

రైతులకు ఆర్‌బీకే సేవలు చేరువ చేయాలి

- ఎంపీపీ హైమావతి



మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: ఖరీఫ్ పంటల సాగులో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలను అందించాలని ఎంపీపీ పీరుబండి హైమావతి వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం చిరుధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించినందున రైతులు అందరూ చిరుధాన్యాలు సాగుచేసేలా చూడాలన్నారు. పశువులు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశువైద్యశాఖ సిబ్బందికి సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రంధిరాము, పశువైద్యాధికారి సత్యనారాయణ, ఉద్యాన అధికారి అనిత, వ్యవసాయ అధికారి బి.శ్యామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పాలన



తాటిగూడలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సీఎం సందేశపత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు

చీపురుపల్లి రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పాలన అందుతోందని చీపురుపల్లి, గరివిడి మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చీపురుపల్లి మండలంలోని పేరిపి గ్రామంలో, గరివిడి మండలంలోని తాటిగూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరాడ పృథ్వి, మాజీ ఎంపీటీసీ కోరాడ నారాయణరావు, చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాసులనాయుడు, దన్నాన జనార్దన్, కరిమజ్జి శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ, గరివిడి మండల నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణం నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములునాయుడు, అలమండ అప్పలనాయుడు, పోలీస్‌నాయుడు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

లక్కవరపుకోట: చిరుధాన్యాలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ సిహెచ్.మాధరావు అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయశాఖ అధికారి స్వాతికుమారి మాట్లాడుతూ..ప్రతీ రైతు వారు సాగుచేస్తున్న పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసేకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 567 మందికి కౌలు పత్రాలను అందజేసినట్లు చెప్పారు. అలాగే 276 టన్నుల యూరియా, 204 డీఏపీ సంబంధిత రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయశాఖ ఏడీ ఎల్.విజయ, ఎంపీడీఓ జి.జ్ఞానేశ్వరరావు, పశువైద్యాధికారి గాయత్రీదేవి పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

గజపతినగరం: రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రభు త్వం ఆర్‌బీకేల ద్వారా వాటిని అందిస్తోందని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడి రాజు అన్నారు. గజపతినగరం-2 ఆర్‌బీకేలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, రాయితీలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండిస్తున్న ప్రతీ పంటను వచ్చే నెల 15 లోగా ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ కె.మహరాజన్ తెలిపారు. తహసీల్దార్ అరుణకుమారి, వ్యవసాయశాఖ అధికారి ధనలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.